సంపుటము - II
నెం. 1

15 మార్చి, 2000,
బుధవారము,
(శక సం. 1921,
ఫాల్గుణం - 25).

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

## విషయ సూచిక

| | | పేజి నెం. |
|---|---|---|
| 1. | సంతాప ప్రతిపాదన : మాజీ రాష్ట్రపతి డా॥ శంకర్ దయాళ్ శర్మగారి మృతిపట్ల సంతాపము. | 1 |

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.
2000.

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

(పదకొండవ శాసనసభ)

(రెండవ సమావేశము : మొదటి రోజు)

---

బుధవారము, 15 మార్చి, 2000

---

(సభ సా. 4.00 గంటలకు సమావేశమైనది)

(గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

### సంతాప ప్రతిపాదన

### మాజీ రాష్ట్రపతి డా॥ శంకర్‌దయాళ్ శర్మగారి మృతిపట్ల సంతాపము

Sri N. Chandrababu Naidu:- Madam, I beg to move:

"That this House places on record its deep sense of sorrow at the demise of Dr. Shankar Dayal Sharma, former President of India, Veteran Freedom Fighter, an Eminent Jurist and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

మేడమ్, మీ అందరికీ తెలుసు. ఈ రోజున డా॥ శంకర్ దయాళ్ శర్మగారి యొక్క సంతాప తీర్మానం మీద మాట్లాడుతున్నాం. ఒకసారి గతం గురించి ఆలోచిద్దాం. వారు, 1918వ సంవత్సరం, ఆగస్టు 19వ తారీఖున మధ్యప్రదేశ్ రాష్ట్రంలో, భోపాల్ సంస్థానం లోని విదిశలో, ఒక ఆయుర్వేద కుటుంబంలో, జన్మించారు. తండ్రి పేరు కుశీలాల్, తల్లి సుభద్ర. వారి సతీమణి పేరు విమలాశర్మ. వారికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు. చిన్ననాటినుండి వారికి సాహిత్యంపైన చాలా ధ్యాస ఉండేది. ఆ విధంగా సాహిత్యం అన్నా, సామాజిక చైతన్యం అన్నా వారు ఎక్కువ శ్రద్ధ చూపేవారు. అదే విధంగా, ఇంగ్లీషు, హిందీ, సంస్కృతంలో, ఎం.ఎ. చదివారు. ఆ విధంగా మూడు భాషల్లో చాలా ప్రావీణ్యంతో మాట్లాడేవారు. అదే మాదిరిగా వారు ఎం.ఎ.తో, బాటు, ఎల్.ఎల్.ఎం. చేశారు. అంతే కాకుండా కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయంనుండి పి.హెచ్‌డి. కూడా చేశారు. పబ్లిక్ అడ్మిని స్ట్రేషన్‌లో, డిప్లొమా పొందారు. లింకన్ విశ్వవిద్యాలయంనుండి బార్ ఎట్ లా తీసుకోవడం జరిగింది. ఆ విధంగా వారు బాగా చదువుకున్న వ్యక్తులు. లింకన్ విశ్వవిద్యాలయంలోని న్యాయ శాస్త్ర విభాగంలో, రీడర్‌గా పనిచేశారు. ఆ విధంగా వారు ఇండియాలోనే కాకుండా విదేశాల్లో కూడా వారు ఒక అకడమీషియన్‌గా పేరు పొందారు. 1942లో, క్విట్ ఇండియా ఉద్యమంలో, పాల్గొని జైలుకు వెళ్ళారు. స్వాతంత్ర్యం రాకముందు 1946-47 లో భోపాల్

స్టేట్‌లో, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పనిచేశారు. 1949 లో, భోపాల్ సంస్థ విలీన సమయంలో, సుమారుఎనిమిది నెల రోజులు జైలులో గడిపారు. అంతేకాకుండా, 34 సంవత్సరాల వయస్సులోనే ఆయన భోపాల్‌కు ముఖ్యమంత్రి కావడం జరిగింది. 1952-56 లో, రెండు సార్లు వారు ముఖ్యమంత్రిగా పనిచేయడం జరిగింది. వారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు భూసంస్కరణలకు శ్రీకారం చుట్టారని మీకు తెలియచేసుకుంటున్నాను. అదే మాదిరిగా జమీందారీ వ్యవస్థను రద్దు చేస్తూ ఒక సాహసోపేతమైన నిర్ణయం తీసుకోవడం జరిగింది. 1956లో, మధ్యప్రదేశ్ ప్రభుత్వంలో, వారు విద్యాశాఖ మంత్రిగా వున్నారు. అదే మాదిరిగా 1967-68 లో, కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా పనిచేశారు. 1968 లో, ఎ.ఐ.సి.సి. జనరల్ సెక్రటరీగా, 1972-74 లో, భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులుగా కూడా పనిచేశారు. ఆ విధంగా జిల్లా శాఖ అధ్యక్ష పదవినుండి రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిగా, జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పనిచేయడం జరిగింది. 1971 నుండి 1977 వరకు లోక్‌సభ సభ్యుడిగా ఉన్నారు. 1974-77 మధ్య కాలంలో, కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రిగా కూడా పనిచేయడం జరిగింది. ఆ విధంగా వారికి కేంద్రంలో, కూడా ఎంతో, అనుభవం ఉందని మీకు తెలియచేసుకొంటున్నాను. 1984-85 లో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్‌గాను, 1985 లో, పంజాబ్ రాష్ట్ర గవర్నర్‌గా గాను పనిచేశారు. 1986-87 లో, మహారాష్ట్ర గవర్నర్‌గా కూడా పని చేశారు. ఆ విధంగా వివిధ రాష్ట్రాల గవర్నర్లుగా పనిచేస్తూ, 1987 ఆగస్టునుండి 1992 జూలై 24వరకు భారత ఉపరాష్ట్రపతిగా పనిచేశారు. 1992 జూలైనుండి భారత తొమ్మిదవ రాష్ట్రపతిగా అత్యున్నతమైన స్థానాన్ని అధిష్టించారు. ఇవన్నీ చూస్తే, ఒక సాధారణమైనటు వంటి కుటుంబంలో, పుట్టిన వ్యక్తి అంచెలంచెలుగా పార్టీలో, గాని, అదే మాదిరిగా రాష్ట్ర ప్రభుత్వాల్లో గాని, కేంద్రంలో, గాని అత్యున్నత స్థానాన్ని అధిష్టించారు. ఇవన్నీ చూసి నపుడు ఇదొక అరుదైన రాజకీయ చరిత్ర అని మీకు తెలియచేసుకొంటున్నాను. కొంత మందికి కొన్ని పదవులు మాత్రమే వస్తాయి. అయితే ఇన్ని పదవులను పొంది, పెద్ద పెద్ద హోదాల్లో ప్రజలకు సేవ చేసిన ఏకైక వ్యక్తి శంకర్‌దయాళ్ శర్మగారు అని మీకు తెలియ చేసుకొంటున్నాను. అదే మాదిరిగా 1996 లో, కేంద్రంలో, యు.ఎఫ్. గవర్నమెంట్ ఉన్నప్పుడు, అక్కడ అప్పుడు ఉన్న ఇన్‌స్టెబిలిటీ విషయంలో, వారు రాజ్యాంగ సూత్రాలకు బద్ధులై, ఎంతో, హుందాతనంగా వ్యవహరించారు. అదే విధంగా వారు తమ జీవితంలో, ఎన్నో కష్టాలను చవిచూశారు. 1996లో, వారి కుమార్తె, గీతాంజలి, అల్లుడు లలిత్ మెకన్‌లను టెర్రరిస్టులు హత్య చేసినపుడు ఎంతో, సంయమనంతో, వ్యవహరించారు. ఆ విధంగా డాక్టర్ శర్మగారు ప్రముఖ రాజనీతిజ్ఞుడు, పరిపాలనా దక్షత గలవాడు, గొప్ప తాత్వికుడు అని మీకు తెలియచేసుకొంటున్నాను. మన దేశంలో, గల స్టేట్స్‌మెన్‌లలో, ఆయన ఒక మంచి వ్యక్తిగా పేరు పొందారు. వారు తమ రియల్ జీవితంలో, నైతిక విలువల్ని, ప్రమాణాల్ని పాటించారు. నాకు ఇప్పటికే ఒక విషయం జ్ఞాపకం వస్తూ ఉంటుంది. ఆయన వైస్ ప్రెసిడెంట్‌గా, ప్రెసిడెంట్‌గా, మన రాష్ట్ర గవర్నర్‌గా ఉన్నప్పుడు, మాజీ రాష్ట్రపతిగా తిరుపతికి రెగ్యులర్‌గా వచ్చేవారు. ఆ విధంగా వారు వెంకటేశ్వరస్వామిని అనేకసార్లు దర్శనం చేసుకున్న వ్యక్తుల్లో ప్రముఖులు అని మీకు తెలియచేసుకొంటున్నాను.

ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించడంలో, వారు చూపిన విజ్ఞత గురించి ఒకసారి ఆలోచిస్తే, 1984వ సంవత్సరంలో, ఆ రోజున ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని డిస్‌మిస్

చేసినపుడు, అప్రజాస్వామికంగా తొలగించినపుడు, డా॥ శంకర్‌దయాళ్ శర్మగారు ఈ రాష్ట్రానికి గవర్నర్‌గా వచ్చి తిరిగి ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టిన విషయాన్ని మనం ఎవరూ మరచిపోలేమని మీకు తెలియజేసుకొంటున్నాను. ఆ విధంగా డెమక్రసీని కాపాడటం కోసం ఆ రోజున ఎన్.టి. రామారావుగారిని తిరిగి ముఖ్యమంత్రిగా చేశారు. ఆ విధంగా వారికి ఈ ఆంధ్ర రాష్ట్రంతోనూ, ఆంధ్రప్రదేశ్ ప్రజలతోనూ సన్నిహిత సంబంధాలు ఉన్నాయని మీకు తెలియచేసుకొంటున్నాను. ఆయన్ని ఎప్పుడు చూసినా నిగర్విగా, నిరాడంబరంగా ఉండేవారు. ఎప్పుడు చూసినా నవ్వుతూ ఉండేవారు. ఎన్ని కష్టాలను, నష్టాలను చవిచూసినా చాలా సౌమ్యంగా ఉంటూ, నవ్వుతూ మాట్లాడేవారు. ఆయన న్యాయవాదిగా, జర్నలిస్టుగా, లీడర్‌గా పనిచేయడం జరిగింది. ఆయన తన 81వ ఏట 1999 డిసెంబరు, 27వ తేదీన మృతి చెందారు. ఆయన మరణం ఈ దేశానికి తీరని లోటు. ఈ రోజున భారత దేశ రాజకీయరంగంలో ఒక ధృవతారను మనమందరం కోల్పోయాం. 21వ శతాబ్దానికి కొద్ది రోజులముందు వారు మననుండి వెళ్ళిపోవడం దురదృష్టకరం. వారి ఆదర్శాలు గాని, విలువలు గాని ఈ శతాబ్దంలో గాని వచ్చే శతాబ్దంలో గాని మనకు ఒక నూతన ఉత్తేజాన్ని కల్గించి ముందుకు తీసుకొనివెళ్ళతాయని భావిస్తున్నాను. ఎప్పుడు ఎన్ని ఇబ్బందులు కల్గినా, కష్టాలు వచ్చినా వారు నైతిక విలువల్ని కాపాడారు. సత్సంప్రదా
4 10 సా. యాల్ని కాపాడారు. ప్రజలకు సేవచేశారు. అలాంటి వ్యక్తి మృతిపట్ల ఈ సభ తన సానుభూతి వ్యక్తం చేస్తున్నది. వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ, వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని కోరుతూ మీనుండి సెలవు తీసుకుంటున్నాను.

డా॥ వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి:- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ, శంకర్‌దయాళ్ శర్మగారిని ముఖ్యంగా మన రాష్ట్ర ప్రజలు ఎప్పుడూ కూడ గుర్తించుకొంటారని మనవిచేస్తున్నాను. తాము చేయవలసిన కర్తవ్య నిర్వహణలో ఏ ఒక్క రోజు కూడ వారు వెనుకంజ వేయలేదు. రాగద్వేషాలకు అతీతంగా తన కర్తవ్య నిర్వహణలో ఎప్పుడూ కూడా ముందుకు పోయిన వ్యక్తి శ్రీ శంకర్ దయాళ్ శర్మగారు.

అధ్యక్షా, తెల్లవారి లాఠీ దెబ్బలకు గురై, జైలులో మగ్గి, స్వాతంత్ర్య సమరంలో చాలా ప్రముఖమైన వ్యక్తిగా గుర్తింపబడ్డారు. భోపాల్ సంస్థానానికి ఒక విశిష్టమైన స్థానాన్ని తీసుకొని రాగలిగారు శంకర్‌దయాళ్ శర్మగారు. ఆయన కేంబ్రిడ్జిలో చదవడం, హార్వార్డ్ లా స్కూల్‌లో లా చదవడం, ఆ విధంగా ఇంగ్లీషులో ప్రావీణ్యం సంపాదించడమే కాకుండా, హిందీ, సంస్కృతంలో కూడ వారు చాలా ప్రావీణ్యతను గడించిన విషయం మనందరికి తెలుసు. ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా, వారు చాలా రకాలైన పదవులను అధిష్టించారు. అదే విధంగా వ్యక్తిగతంగా వారు తమ జీవితంలో అనేక సమస్యలను కూడా ఎదుర్కోవలసి వచ్చింది. టెర్రరిస్టుల తుపాకుల గుళ్ళకు వారి కూతురు, అల్లుడును పోగొట్టుకున్న చాలా విషాదకర పరిస్థితిని కూడా చవిచూశారు. అయినా చెక్కు చెదరని మనో ధైర్యంతో, ఆయన నిలబడగలిగారు. తన జీవితాన్ని పదిమందికి ఆదర్శప్రాయంగా తీర్చిదిద్దుకున్నారు.

అధ్యక్షా, ఆయన చాలాసార్లు బాగా పురాతనమైన తమిళ రచయిత తిరువాళ్వార్ వ్రాసిన కవిత్వంలోనుండి ఒక కొటేషన్‌ను ఎప్పుడూ కోట్ చేస్తూ ఉండేవారు. "ఎప్పుడైనా, ఎవరైనా అయినా ప్రతీకారం తీర్చుకోవాలనుకొంటే, ఆ వ్యక్తి పైన, అతను సిగ్గుపడే విధంగా మంచి మార్గంలో కనికరం చూపించు" అనేది ఆ కొటేషన్. జీసెస్ క్రీస్తు చెప్పినట్లుగా ఒక చెంప మీద కొడితే, మరో చెంప చూపమన్న విధంగా. దీనిని వారు చాలాసార్లు కోట్ చేసిన విషయాన్ని ఇక్కడ నేను ప్రస్తావిస్తున్నాను. అధ్యక్షా, ఆయన తన రాజకీయ జీవితంలో, శ్రీమతి ఇందిరాగాంధీగారికి చాలా సన్నిహితుడుగా ఉండేవారు. ఆమెకు అన్ని విధాలుగా రాజకీయంగా సహకరించారు. ముఖ్యమంత్రిగారు వారి యొక్క బయోడేటా చాలా చెప్పారు. ఒక చిన్న కరెక్షన్. శంకర్‌దయాళ్ శర్మగారి కూతురు, అల్లుడిని టెర్రరిస్టులు చంపింది 1996 అని అన్నారు. ఇట్ వాజ్ 1986. ఏది ఏమైన, ఆయన రాజకీయ జీవితం మన అందరికీ కూడా ఆదర్శప్రాయం కావాలి. ఆయన జీవితంనుండి మనం తెలుసుకోవలసింది చాలా ఉంది. వారికి దైవభక్తి చాలా హెచ్చు. వారు తిరుపతి దేవస్థానానికి చాలా సార్లు వచ్చిన చరిత్ర మనం చూశాం. కాని ఆయన మంచి లౌకిక వాది కూడా. అన్ని మతాలకు స్వేచ్ఛ ఖచ్చితంగా ఉండాలని చెప్పడంలో ఎప్పుడు కూడ వెనుకాడలేదు. ఆయన మంచి లౌకికవాది. మనం కొత్త మిలీనియంలో, అడుగుపెట్టిన సందర్భంలో, వారు మనతో లేరనే బాధ మనకు కలుగుతూనే ఉంటుంది. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ, ఆయన యొక్క ఆదర్శాలను ముందుకు తీసుకొనిపోవడంలో మనమందరం మరొక్కసారి కృతనిశ్చయం కావాలని చెప్పి మనసారా కోరుతూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కరణం రామచంద్రరావు:— భారత రాష్ట్రపతిగా పనిచేసిన శంకర్‌దయాళ్ శర్మగారి మృతిపట్ల ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని నేను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం. ఆయన మన ఆంధ్ర రాష్ట్రానికి గవర్నర్‌గా పనిచేశారు. వివిధ పదవుల్లో వారు పనిచేశారు. ఏ పదవిని అలంకరించినా ఆ పదవికే వన్నె తెచ్చారు. ఆ పదవివల్ల అతనికి వన్నె రాలేదన్నది సుస్పష్టం. నిగర్వి, నిరాడంబరుడు, సమస్యలపట్ల మంచి అవగాహన కలిగిన వ్యక్తి. రాజ్యాంగబద్ధమైన కార్యక్రమాలు తీసుకొని, చేపట్టడంలో, ఆయనకు ఆయనే సాటి అని నిరూపించుకున్నారు. ఇతరులకు ఆదర్శప్రాయుడుగా నిలిచారు. రాజకీయాల్లో మచ్చలేని జీవితాన్ని గడిపిన మహనీయుడు. ఆయన బాగా చదువుకున్న వ్యక్తి. బహు భాషాకోవిదుడు. సంస్కృత భాషలో మంచి ప్రజ్ఞ ఉన్న వ్యక్తి. వారు గవర్నర్‌గా ఇక్కడ ఉన్నప్పుడు, నేను మంత్రిగా వారిని అనేకసార్లు కలిసే అవకాశం కలిగింది. ఏ విషయం అయినా, ఏ సమస్య అయినా చెపితే చక్కగా అర్థం చేసుకొని, సరైన సలహాలివ్వడమే కాకుండా, ఎప్పుడూ నైతిక విలువల గురించి ప్రసంగిస్తూ ఉండేవారు. అదే మాదిరిగా వారికి దైవ భక్తి విస్తృతంగా ఉండేది. తిరుమలలోని శ్రీ వేంకటేశ్వరస్వామిని చాలా పర్యాయాలు దర్శించుకున్న సంగతి మన అందరికీ తెలుసు. వారు జీవితం మనందరికీ ఆదర్శప్రాయం కావాలి. వారు చెప్పిన నైతిక విలువలు ఈనాటి రాజకీయ నాయకులను స్ఫూర్తిదాయకం కావాలి, ఆదర్శప్రాయం కావాలి. తద్వారా ఉన్నత విలువల్ని కాపాడటానికి అది దోహదపడుతుంది అని తెలియచేసుకొంటున్నాను. వారి

చిత్త స్థైర్యం గురించి ముఖ్యమంత్రిగారు చెప్పారు. వారి కూతురుని, అల్లుడిని టెర్రరిస్టులు బలితీసుకొన్నప్పటికీ, చలించకుండా, ఏ మాత్రం అధైర్యపడకుండా కార్యక్రమాన్ని నిర్వహించిన వ్యక్తి. ఆయన లేని లోటు ఏనాడు తీర్చలేనిది. భారతదేశ రాజకీయాల్లో ఒక గొప్ప మేధావిని కోల్పోయాం. ఆంధ్ర రాష్ట్ర ప్రజలు అతన్ని మరవలేరు. అతని సేవలు గానీ, ప్రజాస్వామ్య పరిరక్షణ విషయంలో వారు పాటించిన నైతిక విలువలు గానీ, ఇతర కార్యక్రమాలు గానీ, రాజకీయాలకతీతంగా సమస్యను సమస్యగా గుర్తించి, పరిష్కరించిన విషయాల గురించి గాని ఎన్నటికీ మరవలేము. రాజకీయాల్లో మచ్చ లేని జీవితం గడిపి, ఆదర్శవంతమైన జీవితాన్ని గడిపిన ఆయన యొక్క మృతి ద్వారా ఏర్పడిన లోటును తీర్చ లేనిదని భావిస్తూ, వారి యొక్క కుటుంబ సభ్యులకు నా సానుభూతి తెలుపుతున్నాను. వారి ఆత్మకు శాంతి కలగాలని, వారి ఆదర్శాలు నేటి రాజకీయ యువతరానికి స్ఫూర్తిని ఇవ్వాలని, వారు ప్రభోదించిన నైతిక విలువలను పెంపొందించే, కార్యక్రమాల్ని చేపట్టి ముందుకు పోవాలని, అందుకు అంకురార్పణ ఈనాడే జరగాలని, ఈనాటి దేశ రాజకీయ రంగం ప్రక్షాళనకు ఇది ఒక నాందీవాచకం కావాలని విజ్ఞప్తి చేస్తూ, వారి ఆత్మకు శాంతి కలగాలని మరొక్కసారి భగవంతుని ప్రార్థిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట):- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన సంతాప తీర్మానాన్ని మా పార్టీ తరపున బలపరుస్తున్నాను. శంకర్‌దయాళ్ శర్మగారు మంచి ప్రొఫెసర్, మంచి స్కాలర్. ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా, వారు తాను నమ్మిన సిద్ధాంతాన్ని విశ్వసిస్తూ, ఆచరిస్తూ, ఆదర్శప్రాయమైన జీవితాన్ని గడిపిన వ్యక్తి ఆయన.
4.20 సా. వారు, 1984 అప్పుడు ఇక్కడ ఉన్నటువంటి ఎన్.టి. రామారావుగారి ప్రభుత్వాన్ని గద్దెదించి అప్రజాస్వామిక పద్ధతిలో అప్పటి గవర్నరు రామ్‌లాల్ భాస్కరరావుగారి ప్రభుత్వాన్ని తీసుకొని వచ్చినపుడు, వారు గవర్నరుగా వచ్చి దీనిని పద్ధతి ప్రకారం ప్రొటెక్టు చేసి, ఎన్.టి. రామారావుగారి ప్రభుత్వాన్ని మళ్ళీ తీసుకొని వచ్చి ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టిన వ్యక్తి అని ఈ సందర్భంగా నేను మనవిచేస్తున్నాను. అదేరకంగా పంజాబ్ టెర్రరిస్టులు వారి అల్లుడు, కూతురిని చంపి వేసిన తరువాత కూడా ఏ రకమైన డిస్ట్రబెన్స్ లేకుండా రాజకీయాలలో ఈ దేశంకొరకు ఆలోచిస్తూ పనిచేసిన వ్యక్తి శంకర్‌దయాళ్ శర్మగారు. అదేరకంగా రాష్ట్రపతిగా వున్నపుడు రాజ్యాంగాన్ని కాపాడడంలో ఎన్ని ఒడిదుడుకులు, వత్తిళ్ళు వచ్చినా రాజ్యాంగ పరిరక్షణలో ధైర్యంగా నిర్ణయాలు తీసుకొన్న వ్యక్తి ఆయన. 1996 లో, పార్లమెంటు ఎన్నికల తరువాత సింగిల్ లార్జెస్టు పార్టీగా బి.జె.పి. సీట్లు గెలిచినప్పుడు వారిని పిలవాలా వద్దా అని దేశంలో అనేకరకాల చర్చలు నడుస్తున్నప్పుడు కూడ రాజ్యాంగపరంగా సింగిల్ లార్జెస్టు పార్టీనే నేను పిలుస్తానని చెప్పి వాజ్‌పాయిగారిని ప్రధానమంత్రిగా పిలిచి రాజ్యాంగాన్ని కాపాడిన వారు శంకర్‌దయాళ్ శర్మగారు అని నేను ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

వారు మన రాష్ట్ర గవర్నరుగా మన రాష్ట్రంలో, ప్రత్యేకమయిన అవినాభావ సంబంధంలో, ఇక్కడనుండి వెళ్ళిన వారికి వారు పర్సనల్‌గా శ్రద్ధవహిస్తూ సెషన్స్, హియరింగ్ ఇస్తూ ఈ ప్రాంత ప్రజల మీద ప్రత్యేకమయిన శ్రద్ధ చూపించేవారు. వారు 21వ శతాబ్ది

క్రొద్దిరోజులలో చూస్తానని అనుకొంటున్న సందర్భంలో, మరణించడం చాలా బాధాకరమయిన విషయం. మాపార్టీ తరపున వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియచేస్తూ, వారి ఆత్మకు శాంతికలగాలని నేను భగవంతుడిని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎన్. నర్సింహయ్య (నెక్రకల్):- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని మా సి.పి.ఐ. (ఎం) పార్టీపక్షాన బలపరుస్తూ వున్నాం. ప్రధానంగా కొంతమందికి పదవులతో వన్నె వస్తుంది. కానీ డాక్టర్ శంకర్‌దయాళ్ శర్మగారి జీవితాన్ని చూస్తే వారిద్వారానే వారు అధిష్టించిన పదవులకు వన్నె వచ్చిన పరిస్థితి ఉంది. ఆంధ్ర దేశం 1984 లో, రాంలాల్ లాంటి గవర్నరును చూచి గవర్నరు పదవిలో, ఇటువంటి వారు కూడా ఉంటారా అని ముక్కుమీద వేలు వేసుకొంటున్న పరిస్థితిలో, డా॥ శర్మగారు గవర్నరుగా వచ్చి ఇందిరాగాంధీగారికి నచ్చచెప్పి మళ్లీ రామారావుగారి ముఖ్యమంత్రి పదవి పునరుద్ధరించడం అన్నది మరవలేనిది. వారు ఏ పదవి చేపట్టినా వన్నె తెచ్చిన పరిస్థితి ఉంది. అదే రకంగా న్యాయశాస్త్ర కోవిదుడుగా ఏ విషయం వచ్చినా నిర్భయంగా రాజ్యాంగానికి బద్ధుడై నైతిక విలువలను పరిరక్షించడమే కాకుండా ధర్మాన్ని రక్షించాలనే ఉద్దేశ్యంతో, స్వాతంత్ర్య స్ఫూర్తితో, పనిచేసిన మహానుభావుడిని మన దేశం కోల్పోయినందుకు చింతిస్తూ, వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తూ ముగిస్తున్నాను.

Sri N. Uttam Kumar Reddy (Kodad):- Madam Speaker, on my own behalf and on behalf of my Party, I wish to convey our deep sense of grief at the sad demise of former President, late Dr. Shankar Dayal Sarma in December last. It was my singular fortunate to have been associated with him to work on his personal staff for a number of years and I cherish memories of my association with Sri Sarma and his family. Born in a small Ayurvedic Doctor's family near Bhopal, he rose to the highest position in the country. But he never lost sight of his humble background. I recollect that he was affectionately called 'Doctor Saab' or 'Panditji' by his close associates. He was a teacher, a Chief Minister, a Union Minister, an A.I.C.C. President, Vice-President and had an illustrious career as the President, Vice-President and had an illustrious career as the President. As mentioned by the Speaker before me, he also had the truly distinguished academic career with a string of Master's Degrees from Indian and foreign Universities and Doctorate conferment from as prestigeous an institution as Cambridge. Veteran Freedom Fighter, erudite scholar, tall statesman - all these adjectives seem appropriate when spoken of in the context of Dr. Sarma. The fact that he braved

the British rule and was jailed during the freedom movement; the fact that he was the youngest Chief Minister of India; the fact that he held every possible important public office in the country, are known to all of us. But we, who were on the personal staff, were most amazed and impressed by his humane qualities. His extreme simplicity, his austere life-style, very high sense of propriety and very high sense of integrity, impressed all of us.

I had the misfortune of serving with him during the Babri Masjid demolition. I had carried the message to him on 6th December, 1992 when the Babri Masjid was demolished. All of us know that Dr. Sarma was an extremely religious, extremely pious and devouted Hindu. On the other hand, he had also a very broad and secular outlook. He believed that the well-being of the country rested in the communal harmony. When tension was building up in Ayodhya for the preceding two or three days, he has spoken to the leaders of all parties, religious leaders, leaders in and out of power. He was reasonably assured by all parties that nothing untoward would happen in Ayodhya. But I was personal witness to the fact that when the message of Babri Masjid demolition was carried to him, he was totally shattered. He was in a State of shock and subsequently the statement he gave is probably one of the strongest Presidential statements in the independent India. It may be pertinent to point out of this point of time that he also said that such an act of demolition was against the very ethos and principles of Hinduism.

Madam, his knowledge of Constitutional Law was profound and he himself was an expert. During his tenure as the President, we always found him discharging his duties without any fear or favour and purely on the merits of the case. Another extremely impressive fact which we saw was that during his interaction with foreign Prime Ministers and Presidents he presented a very positive image of India. He always would say that not only we were a large democracy but also a very vibrant democracy in the world. He always dwelt at length upon

the large number of ethnic groups, the languages and such of the groups in the country and impressed every foreign visitor with our unity in diversity.

On behalf of my party I pay homage to the departed soul.

4.30 సా. శ్రీ జి. బుచ్చయ్యచౌదరి (రాజమండ్రి):- మేడమ్ స్పీకర్, పుట్టినవారు గిట్టక తప్పదు. కాని తాను సంపాదించుకున్న కీర్తి, తాను చేసిన మంచి మాత్రం శాశ్వతంగా వుంటుంది. ఆ విధంగా శాశ్వత కీర్తిని సంపాదించుకున్న మహోవ్యక్తి, విజ్ఞానగని డాక్టర్ శంకర్‌దయాళ్ శర్మ. స్వాతంత్ర్య సమరయోధునిగా ఒక్కొక్క మెట్టు ఎదుగుతూ, ఈ దేశంలోనే అత్యున్నత స్థానంవరకూ ఎదిగి, అనేక ఉన్నత పదవులలో, ఒక సామాన్య వ్యక్తిగానే కొనసాగి ఈ దేశానికి విశిష్ట సేవలు అందించిన వ్యక్తి డాక్టర్ శర్మగారు.

ముఖ్యంగా ఒక సాహిత్యవేత్తగా, బహుభాషా కోవిదుడుగా విజ్ఞానాన్ని పెంచుకుంటూ, ఆ విజ్ఞానాన్ని ఈ దేశ భవిష్యత్తు కోసం పంచిపెట్టిన మహో వ్యక్తి ఆయన. ఈ రాష్ట్ర ప్రజలతో, విడదీయరాని అనుబంధాన్ని ఆయన పెంచుకున్నారు. ఆనాడు ప్రజాస్వామ్యం అపహాస్యం అవుతున్న పరిస్థితులలో, గవర్నరుగా వచ్చి, చేతులు ముడుచుకుని కూర్చోకుండా ప్రజాస్వామ్యాన్ని రక్షించడం కోసం తనదైన బాణీలో కృషిచేసి, ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరణ చేసి ఆంధ్ర రాష్ట్ర ప్రజల హృదయాలను గెలుచుకున్నారు.

వారు గవర్నరుగా వున్నప్పుడు, అనేక కార్యక్రమాలలో, మావంటి వారు, ఆయనతో, పాలుపంచుకోవలసి వచ్చినపుడు, వారి ఉద్దేశ్యాలనూ, విధానాలనూ చాలా దగ్గరగా గమనించేవారు. అటువంటి మహోవ్యక్తి ఈ దేశానికి ఎంతో, ఉన్నత సేవలను చేస్తారని మేము అనుకోవడం, ఆ తరువాత వారు రాష్ట్రపతిగా తనదైన బాణీలోసేవలను అందించడం జరిగింది. ఏనాడైనా తాను చెప్పదలచుకున్న దానిని సూటిగా, మృదువుగా, నిర్భయంగా చెప్పిన వ్యక్తి, ఎవరైనా ఏదైనా అనుకుంటారనే ఆలోచన లేకుండా తాను చెప్పదలచిన దానిని, వారు ఏ పార్టీవారైనా, ప్రభుత్వంలో, ఉన్న లోటుపాట్లను వెనుకాడకుండా చెప్పే మహో వ్యక్తి. ఈ రాష్ట్ర ప్రజలతో, వారికి విడదీయరాని అనుబంధం ఉంది. తిరుపతి వెంకటేశ్వరస్వామి భక్తునిగా అనేకసార్లు వారు తిరుమలను సందర్శించడం జరిగింది.

ఈ రాష్ట్ర సమస్యలకు సంబంధించి, ఆనాటి మన ప్రియతమ ముఖ్యమంత్రి రామారావుగారికి కాని, ఆ తరువాత చంద్రబాబునాయుడుగారికి కాని ఆయన మద్దతునిచ్చి, చేయూతనిచ్చి, తగిన సూచనలను ఇచ్చిన మహో వ్యక్తి డాక్టర్ శర్మగారు.

డాక్టర్ శంకర్‌దయాళ్ శర్మగారి మరణం ఈ దేశానికే ఒక తీరని లోటు. వారు ఈ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, ఎవరూ కూడా మరచిపోలేరని మనవిచేస్తూ, వారి మరణానికి ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తూ, వారి ఆత్మకు శాంతికలుగజేయమని భగవంతుని ప్రార్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

شمری سید سجاد : ۔ میڈم اسپیکر صاحبہ چیف منسٹر صاحب نے ڈاکٹر شنکر دیال شرما صاحب کے انتقال پر جو تحریک تعزیت پیش کئے ہیں میں اور ہماری پارٹی اسکی تائید کرتی ہے ۔ شنکر دیال شرما صاحب جو ہندوستان کے سب سے بڑے عہدہ پر فائز تھے پہلے وہ چیف منسٹر، گورنر، نائب صدر اور صدر کے عہدہ پر فائز رہے۔ وہ ہندوستان کے قابل ترین انسان تھے جب وہ آندھرا پردیش کے گورنر تھے اسوقت ہماری بابری مسجد کو اتر پردیش میں بی جے پی والوں نے شہید کیا تھا اسکے تعلق سے میں اور ہمارے قائد سلطان صلاح الدین اویسی صاحب ایک میمورنڈم دینے کیلئے گئے تھے ۔ شنکر دیال شرما صاحب نے ہم سے اپنے دکھ کا اظہار کیا اور وہ بے بسی کا اظہار کئے ۔ وہ ایک مجاہد آزادی بھی تھے ۔ وہ ایک نیک لیڈر بھی تھے یہاں کی حکومت سے نمائندگی کرنیکا وعدہ کیا تھا لیکن اب وہی حکومت بابری مسجد کو توڑنے والی جماعت سے دوستی کرلی ہے ۔ وہ اپنے اصول پسندی پر قائم نہیں رہی ۔ میں اور ہماری پارٹی شنکر دیال شرما صاحب کے انتقال پر انکے رشتہ داروں کے غم میں برابر کی شریک ہے ۔

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు:– మేడమ్ స్పీకర్, మాజీ రాష్ట్రపతి డా॥ శంకర్‌దయాళ్ శర్మగారి మరణంతో, మన దేశం ఒక గొప్ప దేశభక్తుని చిట్టచివరి శ్వాసవరకూ ఉన్నత ప్రమాణాలకు కట్టుబడి పనిచేసిన ఒక రాజనీతిజ్ఞుని కోల్పోయింది. ప్రత్యేకంగా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అది తీరని లోటు. ఆయన మన రాష్ట్రమన్నా, మన రాష్ట్ర ప్రజలన్నా ఎంతో అభిమానించేవారు. వారు రాష్ట్రపతిగా వున్నపుడు ఢిల్లీలో, కస్టమరీగా అప్పుడప్పుడు పార్లమెంటు సభ్యులను బ్రేక్‌ఫాస్ట్‌కు కాని డిన్నర్‌కు కాని ఆహ్వానించినపుడు, మన రాష్ట్రానికి సంబంధించిన కొన్ని ప్రదేశాలను, వారికి పరిచయం వున్న కొంత మంది వ్యక్తులను గురించి, వారి యోగక్షేమాలను అడుగుతూ మన రాష్ట్రంతో, ఒక అవినాభావ సంబంధం కొనసాగిస్తూ వచ్చారు.

మనిషి చాలా నిరాడంబరంగా, ఒక దయార్ద్ర హృదయుడిగా వుండేవారు. ఆయన ఉపరాష్ట్రపతిగా వుండేటపుడు, రాజ్యసభ ఛైర్మన్‌గా వున్నపుడు రాజ్యసభను చాలా హుందాగా, చాలా చక్కగా నిర్వహిస్తూ వుండే సందర్భాన్ని మేము గమనిస్తూ వుండేవారము. అదే సందర్భంలో, కొంతమంది గౌరవ సభ్యులు మితిమీరి ప్రవర్తించినపుడు వారిని కఠినంగా 'పనిష్' చేసిన ధైర్యవంతుడు కూడా. కొందరు చాలా సందర్భాలలో, మొహమాట పడుతూ వుంటారు కాని, తన విద్యుక్త బాధ్యతల నిర్వహణలో, ఎటువంటి మొహమాటమూ పడని వ్యక్తి ఆయన.

కేంద్ర ప్రభుత్వ సలహాల ప్రకారం రాష్ట్రపతి కొన్ని పనులను చేయడం రాజ్యాంగ బద్ధం అయినప్పటికినీ, వారు తీసుకున్న నిర్ణయం సరియైంది అవునా కాదా అని ఒకటికి నాలుగుసార్లు అనేక కోణాలనుంచి పరిశీలించి ఆయన చక్కని నిర్ణయాలు తీసుకుని, ఎవరితో, కూడా రాష్ట్రపతి పొరబాటు నిర్ణయాన్ని తీసుకున్నారని అనిపించుకోకుండా మంచి కీర్తిప్రతిష్ఠలు పొందారు. ఇంతకుముందు ఉత్తమ కుమార్‌రెడ్డిగారు చెప్పినట్లు ఆయన చాలా డివోటెడ్ హిందూ. వెంకటేశ్వర స్వామి అంటే ఆయనకు చాలా గాఢమైన భక్తి. అంత డివోటెడ్ హిందూ కూడా ఉన్నతమైన లౌకికవాదానికి, లౌకిక సిద్ధాంతానికి కట్టుబడిన వ్యక్తి.

అనేక మతాలవారు సోదర భావంతో, మెలిగినపుడే ఈ దేశం సుఖశాంతులతో, వుంటుందనేది ఆయన ప్రగాఢ విశ్వాసం.

బాబ్రీ మసీదు విధ్వంసం జరుగుతూ వుంటే ఆయన మనసును పట్టుకుని పిండి నట్లయిందని చెప్పారు. ఆ విధ్వంసం జరుగుతున్నపుడు అంతకంటే ఎక్కువ బాధ్యత కలిగిన వ్యక్తులు మెదలకుండా వున్నపుడు రాష్ట్రపతి స్థానంలో, వున్న ఆయన మన దేశంలో, విధ్వంసం జరుగుతూ ఉంది, ఇది కమ్యూనల్ ప్రాబ్లమ్‌కు దారితీస్తుంది, ప్రపంచ దేశాలలో, భారతదేశానికి ఒక లౌకిక వాదానికి కట్టుబడిన దేశంగా, పరమత సహనం గురించి బోధించిన స్వామి వివేకానంద, రామకృష్ణ పరమహంస వంటి వారు తెచ్చిన కీర్తి ప్రతిష్ఠలు మంట కలిసిపోతాయని భావించి ఆనాడు వున్న ప్రభుత్వాన్ని హెచ్చరించిన మహా వ్యక్తి ఆయన.

ఆయన మరణం ఒక తీరనిలోటు, మన ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి, మనం ఆయనను కలకాలం గుర్తుంచుకుంటాం. వారి మరణంపట్లనా సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తూ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ, నేను సెలవు తీసుకుంటున్నాను.

شری پریم سنگھ راٹھوڑ:۔ ادھیکشا مہودیا، شری شنکر دیال شرما بھارت کے راشٹرپتی کے روپ میں اور آندھرا پردیش کے گورنر کے روپ میں اچھی طرح سے پہچانے جاتے ہیں۔ آندھرا پردیش کے واسیوں کیلئے جو انھوں نے اپنا نام استھان کیا۔ ایسے ہی لوگ بھارت میں پیدا ہو سکتے ہیں۔ بھارت دیش میں پیدا ہوئے ہیں۔ یہاں ہر دھرم کو سب سے آگے دیکھکر کرتویہ سب سے آئے۔ اور انھوں نے سبھی دھرم کو ماننے والے لوگ پیدا ہو سکتے ہیں اور پیدا ہوئے ہیں۔ ان میں سے ایک شنکر دیال شرما جی نے ایسے تھے۔ ویسے تو دنیا میں سب ہی جنم لیتے ہیں اور چلے جاتے ہیں جو اچھے کام کرتے ہیں جیون میں سب کو اچھے لگتے ہیں جو مثال بنکر رہ جائیں انہیں ساری دنیا یاد کرتی ہے۔ سب ہی لوگ نمن کرتے ہیں۔ سب ہی لوگ ان کے دوارا کئے گئے کاموں کو سراہتے ہیں۔ سب یاد کرتے ہیں۔ مجھے گرو ہے انکا سمبندھ راجستھان سے تھا مجھے گرو ہے کہ ایسے وقت انکی بیٹی اور داماد کی ہتیا کر دی گئی وہ اپنے دھیریہ کو باندھے رکھا۔ انھوں نے راشٹریہ کرتو سر پر رکھکر کے اپنے کرتو کو نبھایا۔ ایسے مہان سورگیہ راشٹرپتی کیلئے میں پرماتما سے پرارتھنا کرتا ہوں کہ سورگ میں اچھے سے اچھے مقام دیں انکے سارے پریواروں، رشتہ داروں کو دکھ بھرنے کی شکتی دے۔ ایک بار میں پھر پرماتما سے پرارتھنا کرتے ہوئے میں استھان گرہن کرتا ہوں۔

4.00 సా. మేడమ్ స్పీకర్:- "భారత మాజీ రాష్ట్రపతి, స్వాతంత్ర్య సమరయోధుడు, న్యాయ శాస్త్ర కోవిదుడు డాక్టర్ శంకర్‌దయాళ్ శర్మ మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నది".

1918 లో భోపాల్ సమీపంలో ఉన్న విదిశలో ఒక సాధారణ మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన డాక్టర్ శంకర్‌దయాళ్ శర్మ విద్యార్థిదశలోనే స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారు. హింది, సంస్కృతం, ఆంగ్ల భాషలలో ఎం.ఎ., పరీక్షలలో ఉత్తీర్ణులై, కేంబ్రిడ్జి విశ్వ విద్యాలయంనుండి న్యాయశాస్త్రంలో డాక్టరేట్ పట్టాను పొందారు. న్యాయశాస్త్ర అధ్యాపకునిగా పనిచేసి, 1952 లో భోపాల్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా 33 సంవత్సరాల వయస్సులోనే ఎన్నికయ్యారు. అతి పిన్న వయస్సులోనే రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్నికై భారత రాజకీయాలలో చరిత్ర సృష్టించారు.

పార్లమెంటు సభ్యునిగా, కేంద్ర మంత్రిగా, గవర్నరుగా, భారత ఉపరాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా ఉన్నత శిఖరాలకు చేరుకున్న డాక్టర్ శంకర్‌దయాళ్ శర్మ మచ్చలేని వ్యక్తిత్వం కలిగిన రాజకీయవేత్తగా ప్రసిద్ధి పొందారు. 50 సంవత్సరాల రాజకీయ జీవితంలో, నిర్భయంగా, నిష్పాక్షికంగా వ్యవహరించి ఉన్నత పదవులకు వన్నె తెచ్చారు.

ప్రజాస్వామ్య విలువలకు, రాజ్యాంగ నియమాలకు ఆయన సదా కట్టుబడి ఉండేవారు. 1984 నుండి 1985 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నరుగా డాక్టర్ శర్మ అందించిన సేవలు రాష్ట్ర ప్రజల హృదయాలలో చిరస్మరణీయంగా నిలచి ఉంటాయి.

విలువలతో కూడిన లౌకిక ప్రజాస్వామ్య విధానాలపట్ల ఆయనకున్న నిబద్ధత అమోఘమైనది. రాజకీయ రంగములో విలువల పునఃప్రతిష్ఠకు శాయశక్తులా కృషిచేసిన డాక్టర్ శంకర్‌దయాళ్ శర్మ 1999, డిసెంబర్ 26వ తేదీన మరణించారు.

వారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిముషములపాటు మౌనం పాటిద్దాము.

(సభ్యులందరు తమతమ స్థానాలలో నిలబడి రెండు నిమిషాలు మౌనం పాటించారు)-

Madam Speaker:- Now the House is adjourned to meet again at 9.00 a.m. tomorrow.

(The House then adjourned at 4.45 p.m. to meet again at 9.00 a.m. on Thursday, the Sixteenth day of March, 2000).

x